# వాస్తవం

డిజిటల్ పత్రిక

శనివారం 09.05.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# తమిళనాట

తమిళనాడు రాజకీయం గంటకో మలుపు తిరుగుతున్నది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై హైడ్రామా కొనసాగుతున్నది. శనివారం ఉదయం ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడానికి టీవీకే అధినేత విజయ్ ఏర్పాట్లు చేసుకుంటున్న క్రమంలో శుక్రవారం రాత్రి ఊహించని ట్విస్ట్ ఎదురైంది. విడుతలై చిరుతైగళ్ కట్చి(వీసీకే) నుంచి మద్దతు లేఖ అందకపోవడంతో ప్రమాణ స్వీకారంపై గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. వీసీకే లేఖ కోసం గవర్నర్ ఎదురుచూస్తున్నారని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి.

# అదే అనిశ్చితి



- తమిళనాడు రాజకీయం గంటకో మలుపు
- కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడానికి టీవీకే అధినేత విజయ్ ఏర్పాట్లు
- శుక్రవారం రాత్రి ఊహించని ట్విస్ట్
- 116 మంది సంతకాలతో గవర్నర్‌కు విజయ్ లేఖ!
- మరో నలుగురి ఎమ్మెల్యేల మద్దతున్నట్లు మౌఖికంగా వెల్లడి
- మెజారిటీ చూపితేనే ప్రమాణంపై గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ప్రకటన
- టీవీకేకు కాంగ్రెస్, లెఫ్ట్ మద్దతు..
- వీసీకే మద్దతుపై అస్పష్టత.. ఐయూఎంఎల్ యూటర్న్

గవర్నర్‌ను మూడోసారి కలిసిన విజయ్.. 116 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖను అందజేశారు. 234 స్థానాలున్న శాసనసభలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు అవసరం. వీసీకే, ఐయూఎంఎల్ టీవీకేకు మద్దతు తెలిపాయని, దీంతో టీవీకే బలం 120కు చేరుకుందని, శనివారం ఉదయం 11 గంటలకు విజయ్ సీఎంగా ప్రమాణం చేస్తారని అంతకుముందు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.


వివరాలు 9లో


## దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తా

దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడం గల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారు స్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకా లు అమలు చేస్తున్నామని వివరిం చారు. శు క్రవారం వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తా బాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభి వృద్ధి పనులకు సీఎం శంకుస్థాప నలు చేశారు.




వివరాలు 9లో




## ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ అభివృద్ధి

### కేబినెట్ సబ్ కమిటీ

**హైదరాబాద్, మే 8:** ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు, ఉస్మాన్ సాగర్ నుంచి బాపు ఘాట్ వరకు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, (మిగతా 2లో..)



ప్రకటించిన అమిత్ షా

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆ పార్టీ

## బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

సీనియర్ నేత సువేంధు అధికారి పేరు ఖరారయ్యింది. శుక్రవారం కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు సమావేశమై సువేందును తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఈ బీజేఎల్పీ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా .. బీజేపీ కేంద్ర పరిశీలకుడి హోదాలో హాజరయ్యారు. బీజేపీ ఎమ్మెల్యేలు సువేంధును బీజేఎల్పీ నేతగా ఎన్నుకున్న అనంతరం.. అమిత్ షా ఆ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతాబెనర్జి నేతృత్వంలోని అధికార టీఎంసీ ఓటమిపాలైంది. ప్రతిపక్ష బీజేపీ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ వేగంగా పావులు కదుపుతోంది.

## అలెన్ మెరుపు సెంచరీ

### డీసీకి ఏడో ఓటమి




02


## రిటైర్డ్ ఐపీఎస్ భార్య దారుణ హత్య

- నేపాలీ గ్యాంగ్ ఘాతుకం.. భారీగా నగదు, ఆభరణాలు చోరీ
- జూబ్లీహిల్స్‌లో రిటైర్డ్ ఐపీఎస్ సతీమణి హత్య
- రెండ్రోజులపాటు రెక్కీ నిర్వహించి హతమార్చిన నిందితులు




8లో..


నేపాలీ పనిమనుషులతో జాగ్రత్త
-సీపీ సజ్జనార్

# హస్తంతో దోస్తీకి కట్

- కాంగ్రెస్‌కు డీఎంకే షాక్
- లోక్‌సభ స్పీకర్‌కు కనిమొళి కీలక లేఖ
- తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మార్పు

**న్యూఢిల్లీ:** తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. బలమైన రాజకీయ శక్తిగా ఉన్న డీఎంకే, కాంగ్రెస్ పార్టీతో తమకున్న పొత్తు ముగిసిందని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు డీఎంకే ఎంపీ కనిమొళి ఢిల్లీలో కీలక ప్రకటన చేశారు. దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, సమీకరణాల దృష్ట్యా ఇకపై కాంగ్రెస్‌తో కలిసి నడవలేమని ఆమె స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే పార్లమెంటరీ కార్యకలాపాల పరంగా కూడా డీఎంకే కీలక అడుగు వేసింది. లోక్‌సభలో తమ పార్టీ ఎంపీలకు ప్రత్యేక సీటింగ్ కేటాయించాలని కోరుతూ కనిమొళి స్పీకర్‌కు లేఖ రాశారు.ఇప్పటి వరకు సభలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి కూర్చున్న డీఎంకే సభ్యులు.. ప్రస్తుత పరిస్థితుల్లో వారితో కలిసి కూర్చోలేమని స్పష్టంగా పేర్కొన్నారు. తమ పార్టీకి చెందిన ఎంపీలం దరికీ సభలో వేర్వేరుగా సీట్లు కేటాయించి, స్వతంత్రతను గౌరవించాలని ఆమె స్పీకర్‌ను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు



ముగియడం అనేది కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, పార్లమెంట్ లోపల కూడా ప్రతిబింబించాలని డీఎంకే భావిస్తోంది. ఈ పరిణామం అటు తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లోనూ, ఇటు కేంద్రంలోని విపక్ష కూటము ల్లోనూ పెను సంచలనంగా మారింది.

# ఎమ్మెల్యేల బలం 120

**ప్రమాణ స్వీకారం నేడే**
**విజయ్‌కు గవర్నర్ అనుమతి..**
**ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం**
**మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను కల్సిన విజయ్**
**ఎమ్మెల్యేల మద్దతు లేఖ అందజేత**
**సంతృప్తి చెందిన గవర్నర్**
**కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి**


చెన్నై: తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమైంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. నేడు (శనివారం) ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరమైంది. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ బలం 112కు చేరింది. ఈ క్రమంలో ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ, సీపీఎం సైతం బేషరుతుగా టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మెజారిటీ అవసరమైన 118 మంది సభ్యుల బలం టీవీకే సంపాదించగలిగింది. దీనికి తోడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల బలం 120కి చేరుకుంది.

# అలెన్ మెరుపు సెంచరీ

## డీసీకి ఏడో ఓటమి

**ఢిల్లీ:** ఐపీఎల్-19లో ఆలస్యంగాగెలుపు బాట పట్టిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) వరుసగా నాలుగో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. శుక్రవారం అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో నైట్‌రైడర్స్.. 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తుచేసి ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఓపెనర్ ఫిన్ అలెన్ (47 బంతుల్లో 100 నాటౌట్, 5 ఫోర్లు, 10 సిక్స్‌లు) విధ్వంసకర ఆటతీరుతో రెచ్చిపోయి తన ఐపీఎల్ కెరీర్‌లో తొలి శతకంతో విజృంభించిన వేళ.. క్యాపిటల్స్ నిర్దేశించిన 148 పరుగుల ఛేదనను కేకేఆర్ 14.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. కామెరూన్ గ్రీన్ (33 నాటౌట్) అతడికి అండగా నిలిచాడు. పతుమ్ నిశాంక (29 బంతుల్లో 50, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), అశుతోష్ శర్మ (28 బంతుల్లో 39, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆదుకోవడంతో క్యాపిటల్స్ నిర్ణీత ఓవర్లలో 142/8 చేయగల్గింది. కేకేఆర్ బౌలర్లలో కార్తీక్ త్యాగి (2/25), అనుకుల్ రాయ్ (2/31), సునీల్ నరైన్ (1/17) ప్రత్యర్థిని కట్టడి చేశారు. కాగా ఈ విజయంతో కోల్‌కతా పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి చేరగా ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఏడింట ఓడిన ఢిల్లీ ఎనిమిదో ప్లేస్‌కు పడిపోయింది. అలెన్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.స్వల్ప ఛేదనలో ఓపెనర్ రహానే (13)తో పాటు రఘువంశీ (1) వికెట్లను వెంటవెంటనే కోల్పోయినా అలెన్ వీరబాదుడుతో కేకేఆర్ విజయం తేలికైంది. ఇన్నింగ్స్‌ను నెమ్మదిగానే ప్రారంభించిన అతడు.. కుదురుకున్నాక ఆకాశమే హద్దుగా చెలరేగాడు. విప్రాజ్, కుల్‌దీప్ ఓవర్లలో రెండేసి బౌండరీలు, సిక్స్‌లు బాదాడు. 42 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతడిచ్చిన క్యాచ్‌ను స్టబ్స్ జారవిడిచాడు. ఆ అవకాశాన్ని కివీస్ ఓపెనర్ చక్కగా వినియోగించుకున్నాడు.

ఇన్నింగ్స్ సగానికి కోల్‌కతా 75/2 పరుగులే చేసినా ఆ తర్వాత అలెన్ విధ్వంసం మొదలైంది. స్టార్క్ 11వ ఓవర్లో సిక్స్‌తో హాఫ్ సెంచరీ పూర్తిచేసిన అలెన్.. గ్రీన్ అండతో చెలరేగిపోయాడు. విప్రాజ్ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లతో విరుచుకుపడిన అతడు.. కుల్‌దీప్ 14వ ఓవర్లోనూ రెండుసార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపించి శతకానికి చేరువయ్యాడు. ముకేశ్ విసిరిన 14వ ఓవర్ రెండో బంతిని సిక్స్‌గా మలిచి 47 బంతుల్లోనే ఐపీఎల్‌లో మొదటి సెంచరీని అందుకోవడమే గాక మ్యాచ్‌నూ ముగించాడు. గ్రీన్, అలెన్ జోడీ మూడో వికెట్‌కు 64 బంతుల్లోనే 116 పరుగులు జోడించింది.నిశాంక, రాహుల్ (14 బంతుల్లో 23, 4 ఫోర్లు) ధాటిగా ఆడటంతో ఇన్నింగ్స్‌ను ఢిల్లీ మెరుగ్గానే ఆరంభించినా నిలకడలేమి, పేలవ బ్యాటింగ్‌తో మరోసారి ఖంగుతింది. పవర్ ప్లే ముగిశాక గాడి తప్పి 3 ఓవర్ల వ్యవధిలోనే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడి తక్కువ స్కోరుకే పరిమితమైంది. బౌండరీతో నిశాంక తన ఇన్నింగ్స్‌కు శ్రీకారం చుట్టగా చకచకా ఫోర్లు బాదిన రాహుల్‌ను కార్తీక్ 5వ ఓవర్లో ఆఖరి బంతికి ఔట్ చేసి క్యాపిటల్స్‌కు తొలి షాకిచ్చాడు. పవర్ ప్లే ముగిసేసరికి 55/1తో నిలిచిన ఢిల్లీ 8వ ఓవర్లో నితీశ్ రాణా (8) వికెట్‌నూ కోల్పోయింది. మూడో స్థానంలో వచ్చిన రిజ్వీ (3).. నరైన్ బౌలింగ్‌లో పావెల్ చేతికి చిక్కాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా చూడచక్కని షాట్లతో అలరించిన నిశాంక.. 29 బంతుల్లో అర్ధ శతకం పూర్తిచేశాడు. కానీ రెండో స్పెల్‌లో బౌలింగ్‌కు వచ్చిన అనుకుల్.. ఒకే ఓవర్లో ఆతిథ్య జట్టుకు డబుల్ స్ట్రోకులిచ్చాడు. మొదట నిశాంకను ఊరించే డెలివరీతో బోల్తా కొట్టించి ఐదో బంతికి ప్రమాదకర స్టబ్స్ (2)ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో ఢిల్లీ ఐదో వికెట్‌ను కోల్పోయింది. 7.5 ఓవర్లకు 74/2తో ఉన్న డీసీ.. 20 బంతుల



వ్యవధిలో మిడిలార్డర్ పెవిలియన్‌కు క్యూ కట్టింది. ఈ దశలో కెప్టెన్ అక్షర్ (11)తో కలిసి అశుతోష్ ఢిల్లీని ఆదుకునే యత్నం చేశాడు. అక్షర్ 22 బంతుల్లో 11 పరుగులే చేసినా అశుతోశ్ క్రీజులో కుదురుకున్నాక వరుణ్ 17వ ఓవర్లో 6, 4, 4 దంచాడు. ఆ తర్వాత వైభవ్ బౌలింగ్‌లోనూ సిక్స్, ఫోర్‌తో క్యాపిటల్స్‌కు చెప్పుకోదగ్గ స్కోరును అందించాడు.

**ఐపీఎల్ పాయింట్ల పట్టిక**

| జట్లు | ఆ | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| హైదరాబాద్ | 11 | 7 | 4 | 0 | 14 | 0.73 |
| పంజాబ్ | 10 | 6 | 3 | 1 | 13 | 0.87 |
| బెంగళూరు | 10 | 6 | 4 | 0 | 12 | 1.24 |
| రాజస్థాన్ | 10 | 6 | 4 | 0 | 12 | 0.51 |
| గుజరాత్ | 10 | 6 | 4 | 0 | 12 | -0.14 |
| చెన్నై | 10 | 5 | 5 | 0 | 10 | 0.15 |
| కోల్‌కతా | 10 | 4 | 5 | 1 | 9 | -0.16 |
| ఢిల్లీ | 11 | 4 | 7 | 0 | 8 | -1.15 |
| ముంబై | 10 | 3 | 7 | 0 | 6 | -0.64 |
| లక్నో | 10 | 3 | 7 | 0 | 6 | -0.94 |

నోట్: ఆ:ఆడినవి, గె:గెలిచినవి, ఓ: ఓడినవి, పా:పాయింట్లు, ర.రే: రన్‌రేట్, ఫ.తే:ఫలితం తేలనివి

**నేటి మ్యాచ్**
**రాజస్థాన్ వర్సెస్ గుజరాత్**
**వేదిక : జైపూర్ రా.7.30**

## ప్రజల భాగస్వామ్యంతోనే

# మూసీ అభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి)

మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు.ప్రాజెక్టు వివరాలను నగర వ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అడ్డగూడూరు మండల పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి**

**వాస్తవం : అడ్డగూడూరు :**



పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడ్డగూడూరు మండల పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా పశువైద్య శిబిరాన్ని స్థానిక ఉపసర్పంచ్ కంబాల వీరయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా డా. అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు అధిక పాల దిగుబడినిచ్చే మేలు జాతి దూడలను పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కృత్రిమ గర్భధారణతో పుట్టిన దూడలు కేవలం మూడు సంవత్సరాలు పెంచితే లక్ష విలువైన గేదెలుగా మారుతాయన్నారు. పశువులకు వచ్చే వ్యాధులను గుర్తించి వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. అనంతరం రైతులకు క్యాల్షియం, మినరల్ మిక్సర్ ప్యాకెట్లు, మందులు ఉచితంగా అందజేశారు. పశుగర్భకోశ వ్యాధి చికిత్స, మేలు జాతి దూడల ప్రదర్శన, వేసవి కాలంలో పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు, వార్డ్ సభ్యులు పొన్నాల లక్ష్మి, గంగరాజు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్ర కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ చిగుళ్ల వీరయ్య, పనుమటి బిక్షం, నాగయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించండి

**సీసీఈని కలిసిన పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు**

**వాస్తవం : మంథని :**

పెద్దపల్లి జిల్లా పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లి, గోదావరిఖని, మంథని కళాశాలల అతిథి అధ్యాపకులు తమ సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని కమిషనర్ కళాశాల విద్య (సిఈసి) కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జేడీ రాజేందర్ సింగ్‌ను కలిసి సమస్యలను వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే డిగ్రీ అడ్మిషన్ల పరిస్థితిపై అతిథి అధ్యాపకులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అతిథి అధ్యాపక సంఘం అధ్యక్షుడు ముకుందం, సభ్యులు నరేష్, రామకృష్ణ, అంజయ్య, దుర్గం కృష్ణ, ఫర్హానా పాల్గొన్నారు.

**మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న**

# మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**వాస్తవం : ఇల్లంతకుంట:**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన సీతాలమ్మ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక రజక సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న రసమయి బాలకిషన్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రజక సంఘం సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వివిధ కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నరసింహ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, లక్ష్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు చేరాల ప్రభాకర్, మామి డి తిరుపతి పాల్గొన్నారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చలువాల సతీష్, రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి రవీందర్, అంతగిరి భాస్కర్, అలవాల రాజేశం, సలీం, దుర్శెట్టి బాలయ్య, సిరికొండ రాజు, అంతగిరి శ్రీనివాస్, దురిశెట్టి లింగయ్య, సిరి కొండ పరశురాం, సిరికొండ దేవయ్య, అంతగిరి హరికృష్ణ, దురుశెట్టి శశిధర్ రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ పాలకవర్గం



**వాస్తవం : మంథని:**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బస్ స్టాండ్ ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉండి బురద ఏర్పడడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పాలకవర్గ దృష్టికి రావడంతో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిషనర్ ఎన్.మనోహర్‌తో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని, డిపో మేనేజర్‌తో చర్చించి శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు సాగుతామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, సభ్యులు యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

# మత్స్యరంగాభివృద్ధికి కృషి

**రైతు వారోత్సవాల్లో మత్స్య శాఖ అవగాహన కార్యక్రమం**

**వాస్తవం : జైపూర్**




ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలలో భాగంగా జైపూర్ మండలంలోని ఇందారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, రైతులకు ఆధునిక మత్స్య సాగు విధానాలు, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు మత్స్య రంగ అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలపై అధికారులు వివరించారు. మత్స్య సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని, చెరువుల వినియోగాన్ని సమర్థవంతంగా చేపట్టాలని అధికారులు సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, చేప పిల్లల పంపిణీ, శిక్షణ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఇందారం సర్పంచ్ శ్రీ ఎం.డి. ఫయాజ్, ఉప సర్పంచ్ శ్రీ ఎల్కటూరి శివ, వార్డు సభ్యులు దగ్గుల రమేష్, బద్దెల సాయి కృష్ణ, సంఘ సభ్యులు ఇండ్ల గోపాల్, తోగరి శ్రీనివాస్, బూతగడ్డ బాలయ్య తదితరులు హాజరయ్యారు. మత్స్యశాఖ అధికారులు శ్రవణ్ కుమార్, శ్రీ గణేష్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీ ప్రసాద్, ఏఈఓలు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

## వేలాలలో పశు వైద్య శిబిరం



**వాస్తవం : జైపూర్ :** జైపూర్ మండల్ వేలాల గ్రామ అభివృద్ధితో పాటు పశుసంపద రక్షణే లక్ష్యంగా వేలా ల గ్రామంలో శుక్రవారం ఉచిత పశువుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ దేగ స్వప్న-నగేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. శిబిరంలో గ్రామంలోని గోవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, వ్యాక్సిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. వెంకటేష్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ కొండ శృతిలయ, గోపాలమిత్ర ప్రభాకర్, మెహబూబ్ అలీ, మహేందర్ పాల్గొన్నారు.

## వేలాల గట్టు మల్లన్నను

# దర్శించుకున్న డీసీపీ భాస్కర్

**వాస్తవం : జైపూర్**



మంచిర్యాల డీసీపీ భాస్కర్ శుక్రవారం కుటుంబసమేతంగా జైపూర్ మండలం వేలాల గ్రామ సమీప గుట్టపైన స్వయంగా వెలిసిన శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికిన అనంతరం డీసీపీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు, ఫౌండర్ చొప్పకట్ల శ్రీకాంత్ మరియు మాజీ ఉపసర్పంచ్ దేగ నగేష్ డీసీపీ దంపతులను శాలువాతో సత్కరించారు. దర్శనం అనంతరం డీసీపీ భాస్కర్ మాట్లా డుతూ, "గుట్టపైన స్వయంబుగా వెలిసిన గట్టు మల్లన్న స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రజలు శాంతి, సౌభాగ్యా లతో ఉండాలని స్వామివారిని ప్రార్థించాను. ఇంత అందమైన ప్రకృతి మధ్య ఉన్న ఈ ఆలయాన్ని భక్తులు తప్పక దర్శించుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్, సర్పంచ్ దేగ స్వప్న నగేష్, ఆలయ అర్చకులు లక్ష్మీనారాయణ సిబ్బంది రవీందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పశు సంరక్షణకు తగు జాగ్రత్తలు పాటించాలి

**పశు వైద్యాధికారి డాక్టర్ నిహారిక**

**వాస్తవం : అందోల్**



వేసవికాలంలో పశువుల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందోల్ మండల పశువైద్యాధికారి డాక్టర్ నిహారిక పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అందోల్ మండలం రాంసాన్‌పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ నీహారిక మాట్లాడుతూ వేసవి కాలంలో పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, ఎద (ఈస్ట్రస్) లక్షణాల గుర్తింపు, లింగ నిర్ధారిత వీర్యం వినియోగం, దూడల శాస్త్రీయ పెంపకం, పశుగ్రాస పంటల సాగు తదితర అంశాలపై పాడి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే శిబిరంలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించడంతో పాటు దూడల ప్రదర్శన నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయగా, రైతులకు గడ్డి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంసాన్‌పల్లి గ్రామ సర్పంచ్ హ న్మంత్ , ఉపస ర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మండల గోపాల మిత్రులు కె. ప్రభు, పి. నాగరాజు మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముదిగంపల్లి కిసాన్, మాజీ వార్డు సభ్యులు పోతారాజు దేవయ్య, చింతం శ్రీనివాస్, మ్యాకల దేవయ్య, పత్తిపాక నర్సయ్య, తిప్పని రాములు, షేర్ల రాకేష్, మర్రి సిసింద్రీ, దుమ్మ దేవయ్య, భీమరాజు శివవర్ధన్, ముదిగంపల్లి జనార్దన్, బాబు, పోశెట్టి భక్కయ్య, తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# గట్రావుపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

**గ్రామ సర్పంచ్ ఆత్రం గంగు బాయి**



**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, గట్రావుపల్లి గ్రామ మరియు పలు గ్రామాలకు ప్రధాన రహదారి అయిన గట్రావుపల్లి మెయిన్ రోడ్డు వద్ద, తీవ్రమైన ఎండను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ప్రజల, విద్యార్థుల, ప్రయాణికుల దాహం తీర్చే ఉద్దేశంతో సర్పంచ్ ఆత్రం గంగుబాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ,పంచాయతీ సెక్రటరీ తనూజ,వార్డ్ మెంబెర్స్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఘనంగా

# మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కౌన్సిలర్ ఏల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు

# మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు తొమ్మిదో వార్డు సభ్యుడు పొన్నం వైష్ణవి చందు మజ్జిగ ప్యాకెట్లూ అందజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొన్నం చందు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు చల్లని వాటర్ బాటిల్ తెచ్చుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,మారవేణి దివ్య, శ్రీశైలం, గజ్జల రాజమల్లు , బర్ల భాను, శ్రీరాముల, రవి పాల్గొన్నారు.

## ఎంతమంది ప్రాణాలు పోతే

# ఈ రోడ్డు బాగు చేస్తారు?

- లద్నూర్ రిజర్వాయర్ కింద బీటీ రోడ్డు ప్రమాదకరం
- గుంతలమయంగా మారి ప్రాణాలు తీస్తున్న రోడ్డు
- పట్టించుకోని ఆర్ అండ్‌బీ అధికారులు





**వాస్తవం : మద్దూరు**

లద్నూర్ రిజర్వాయర్ కింద ఉన్న బీటీ రోడ్డు ప్రమాదకరంగా మారిందని, ఎంతోమంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి లీకేజీ నీటి బుడగలు,వర్షపు నీరు రోడ్డుపై నిలిచి బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బ తింది. మరమ్మతులు చేయకపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు గుంతల్లో పడి గాయపడుతున్నారు. గతంలో ఈ రోడ్డుపై జరిగిన ప్రమాదాల్లో కొంతమంది చనిపోయారు. ప్రతి రోజు జనగామ వెళ్లే వాహనదారులు కూరెళ్ల పర్శరాములు, పూల శరత్ మాట్లాడుతూ..ఈ రోడ్డు గురించి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఆర్ అండ్ బీ అధికారులు ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు.దీన్ని పట్టించుకునే నాథుడే లేడు. ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే ఈ రోడ్డు బాగు చేస్తారు? రాత్రివేళ గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు తరచూ కిందపడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని భయపడుతున్నారు.వెంటనే ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రిజర్వాయర్ కింద రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మతు చేయాలని, లీకేజీ నీటిని మళ్లించే ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## నర్సాయిపల్లిలో

# పశువైద్య శిబిరం



**వాస్తవం : మద్దూరు**

మండలంలో నర్సాయిపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ, పశువైద్యాధికారి హరికిషన్ ఆధ్వర్యంలో 120 పాడి పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భకోశ వ్యాధి నివారణ,చికిత్స మరియు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. గర్భకోశ వ్యాధులు,చూడి సమస్యలకు మందులు,నట్టల నివారణ మందు, డీవార్మింగ్ చేశారు.ఖనిజ లవణ మిశ్రమాలు, కాల్షియం టానిక్‌లను ఉచితంగా పంపిణీ చేశారు పశువైద్యాధికారి హరికిషన్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందు వేయించాలి.పశువులకు సమతుల పౌష్టికాహారం అందిస్తే పాల ఉత్పత్తి పెరుగుతుంది.గర్భకోశ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పాడి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వీఎల్ఓ పార్వయ్య, నవీన్,వెటర్నరీ అసిస్టెంట్ నవనీత,ఓ ఎస్ సత్తయ్య, గోపాలమిత్ర రవి పాల్గొన్నారు.

## తలసేమియా నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం

### వైద్యాధికారిణి మౌనిక



**వాస్తవం : కాటారం**

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికలు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ– తలసేమియా అనేది వంశపారంపర్యంగా వచ్చే రక్త వ్యాధి అని తెలిపారు. రక్తంలో హిమోగ్లోబిన్ సరైన విధంగా తయారుకాకపోవడంతో రక్తహీనత సమస్య ఏర్పడు తుందని చెప్పారు.తలసేమియా నిర్ధారణకు సీబీసీ రక్తపరీక్ష, హిమోగ్లోబిన్ ఎలెక్ట్రోఫోరెసిస్ (హెచ్‌పీఎల్‌సీ) పరీక్షలు చేయిం చుకోవాలని సూచించారు. గర్భిణీలు మాత్రమే కాకుండా భర్త కూడా తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. పెళ్లికి ముందు లేదా గర్భధారణకు ముందు తలసేమియా పరీక్షలు చేయించుకోవడం, జెనెటిక్ కౌన్సిలింగ్ తీసుకోవడం ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నిర్మల, మహిళా హెల్త్ అసిస్టెంట్లు నాగరాణి, సరళ, ఆశా కార్యకర్తలు స్వరూప, రాజేశ్వరి, లక్ష్మి, లత, లలిత పాల్గొన్నారు.

## కిశోర బాలికల

# ఆరోగ్య శ్రద్ధలపై అవగాహన

**వాస్తవం : మద్దూరు**



మద్దూరు మండలంలోని అన్ని గ్రామాల్లో 12–18 ఏళ్ల కిశోర బాలికల సంఘాలకు మంగళవారం అన్ని గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంకు మండల వైద్యాధికారి, అపిఎమ్ ప్రకాష్,ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అంగన్‌వాడీ టీచర్స్ క్లస్టర్ సీసీలు ,వివోఏలు,సంఘాలకు సంబంధించిన కిశోర బాలికల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో పరిచయం,ఆత్మీయత, బాల్య వివాహాల నిరోధం,ఆరోగ్య మేలు, పౌష్టికాహారం మొదలగు విషయాలపై బాలికలకు అవగాహన కల్పించారు.అనంతరం బాలికల ఆరోగ్య పరీక్షల కోసం రక్త నమూనాలు సేకరించారు.కిశోర బాలికలకు సంబంధించి వేసవి సెలవులు ముగిసే లోపు, జూన్ 10వ తేదీ వరకు ఈ క్రింది అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్ణయిం చారు. కిశోర బాలికల సమస్యల గుర్తింపు బాలికల భద్రతకు చర్యలు సమాజ భాగస్వామ్యం పొదుపు, బ్యాంకింగ్‌పై శిక్షణ,ఆటలు,యోగా కెరీర్ గైడెన్స్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపు, బాలికల సమస్యలను పంచాయతీ దృష్టికి తేవడం,బాలికలు ఆరోగ్యంగా ధైర్యంగా ఎదగాలి.బాల్య వివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం తెలిపారు.బాలికలకు సలఖ్పూర్ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ పల్లి పార్టీలను అందించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం: 9618616110

# నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం కృషి

### జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమం





**వాస్తవం : చిగురుమామిడి:** రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి రవీందర్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆయుష్మాన్ బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు రక్తదాతల నుండి 35 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా సేకరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతూ,నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, డిసిసి కార్యదర్శి సాంబారిబాబు,జిల్లా నాయకులు చిట్టిమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ,దాసరి ప్రవీణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజు, ఆయా గ్రామాల సర్పంచులు గూల్ల రజిత రాజు,కొంకట మౌనిక, అలువల శంకర్,కాటం సంపత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,నవాబుపేట ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు బెజ్జంకి అంజయ్య,జిల్లెళ్ల రమేష్, పూదరి వేణు,సంపత్,మల్లారెడ్డి పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయాలి

### జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పీరం చెరువు ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. చెరువు పరిసర ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా ఇళ్ల సముదాయాలలో అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు సదుపాయాల కోసం సంబంధిత అధికారులు సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని ఎస్ ఈ, ఏ ఈ, డి ఈఈ లకు సూచించారు. ఎప్పటికప్పుడు జోనల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్, యూబిడి మేనేజర్ వెంకటేష్, డిఈ ఎస్డబ్ల్యూఎం అభిషేక్ పాల్గొన్నారు.

# స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలి

### ఈ నెల 10న స్వీయ గణన గడువు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

జన గణన 2027లో భాగంగా స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలని, ఈ నెల 10 న స్వీయ గణన నమోదు గడువు ముగియనుందని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రకటన జారీ చేశారు. స్వీయ గణన కోసం https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తిభద్రంగా ఉంటుందని వెల్లడించారు. 34 ప్రశ్నలకు సరైన సమాచారం నమోదు చేసి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకుని ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.జనగణనకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1855 కు సంప్రదించాలని పేర్కొన్నారు.

# కాటారం రైతు వేదికలో ఉచిత పశు వైద్య శిబిరం



**వాస్తవం : కాటారం**

కాటారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భ నిర్ధారణ, ఎదకు వచ్చిన పశువులకు గర్భధారణ సేవలు, గర్భస్థ సమస్యలకు చికిత్స అందించారు. దూడలు, గర్భిణీ పశువులు, అధిక పాలిచ్చే పశువులకు ప్రత్యేక సంరక్షణ అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమం మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా పశు వైద్య సహాయకులు రాజశేఖర్, కిషన్, సుల్తానా బేగం, గోపాల మిత్ర శ్రీనివాస్, పశుమిత్ర నజీమా పాల్గొన్నారు. కార్యక్రమంలో కాటారం గౌరవ సర్పంచ్ పంతకాని సదవలి, వార్డు సభ్యులు కమ్మరి రవి, కొండ రాయమల్లు, మానేం రాజబాబు, కొర్ర శ్రీకాంత్, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

### కృష్ణానగర్ వరద ముంపు సమస్యకు

# శాశ్వత పరిష్కారం

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమిషనర్, హైడ్రా కమిషనర్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ప్రతి ఏటా వరద ముప్పును ఎదుర్కొంటున్న కృష్ణానగర్ పరిసరాలకు ఈ ఏడాది ఉపసమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. పైనుంచి భారీ మొత్తంలో వచ్చిన వరద సాఫీగా సాగేలా కాలువల్లో పూడిక తీత పనులను ముమ్మరం చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ , జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తో కలిసి కృష్ణానగర్‌లో పూడిక తీత పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కృష్ణానగర్‌లో దాదాపు ఒకటిన్నర కిలోమీటర్లున్న వరద కాలువను పూర్తిగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నాలాల్లో పూడికత తీత పనుల్లో జీహెచ్ ఎంసీతో హైడ్రా భాగస్వామ్య మైందన్నారు. కృష్ణానగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి వరదతో పాటు వచ్చిన మట్టి కృష్ణానగర్ వరద కాలువల్లో పేరుకుపోవడంతో సమస్య తలెత్తుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యామ్నాయంగా వరద కాలువ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య తో పాటు.. హైడ్రా, జీహెచ్ ఎంసీ, జలమండలి అధికారులు కృష్ణానగర్‌లోని పూడిక తీత పనులను పరిశీలించినవారిలో ఉన్నారు. స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమకున్న స్థానిక సమస్యలను ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ సమక్షంలో అధికారులకు తెలిపారు.

వాస్తవం



# మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వాస్తవం : కోనరావుపేట**



రైస్ మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రం, ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాగారం, కనగర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కొలనూర్ గ్రామంలోని మారుతి రైస్ మిల్లును, కనగర్తి గ్రామంలోని సరస్వతి, కనకదుర్గ రైస్ మిల్లులను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వా హకులకు, రైస్ మిల్లుల యజమా నులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకు వచ్చే ధాన్యాన్ని జాప్యం చేయకుండా తూకం వేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పా లిన్లు అందుబాటులో ఉండేలా చూడా లని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వా హకులకు సూచించారు. ఈ తనిఖీల్లో కోనరావుపేట తహసీల్దార్ వరలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు వడ్లూరి శ్రీమతి -రఘు గృహప్రవేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమకూర్చిన చీర సారెను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సాయి, వార్డు సభ్యులు బుర్ర రమేష్, బాధవేణి కనకసిద్ధిరాములు, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీరటి సంజీవ్,, నీరటి సురేష్, గ్రామ కుల సంఘాల నాయకులు కచ్చకాయల మహేష్, కాదాస్ నర్సయ్య, కుటుంబం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన రవాణా సౌకర్యాలకు కృషి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**వాస్తవం : రాజేంద్రనగర్**



ప్రజలకు మౌలికవసతుల కల్పన మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించే దిశగా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలోని శంషాబాద్ సర్కిల్ 18లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 597.44 లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వార్డు నెంబర్ 119, కొత్వాల్ గూడాలోని సహస్ర శ్రీనివాస ఎంక్లేవ్, శంషాబాద్ డివిజన్లోని గండిగూడ, ఆటోనగర్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పునాది రాయి వేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రజల అవసరా లకు అనుగుణంగా అభివృద్ధికి మొదటి ప్రాధాన్య తను ఇస్తూ పనులను చేపడు తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమి షనర్ చంద్రకళ, ఎస్ సి కిష్టప్ప, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు ఆర్. గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అత్తపై అల్లుడు అత్యాచారం..

**కేసు నమోదు**

**వాస్తవం : అందోల్**



వట్ పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అత్తపై అల్లుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన మహ్మద్ గరీబ్ గత కొన్ని రోజులుగా మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్య ఫాతిమాతో తరచూ గొడవ పడుతున్నట్లు సమాచారం. కుటుంబ వివాదాన్ని సర్దిచెప్పేందుకు అక్సాన్‌పల్లి గ్రామం నుంచి ఫాతిమా తల్లి (50) ఖాదిరాబాద్‌కు వచ్చింది. ఈ క్రమంలో గురువారం రాత్రి మరోసారి భార్యాభర్తల మధ్య గొడవ జరగగా, మహ్మద్ గరీబ్ భార్యను బయటకు నెట్టేసి అత్తను గదిలోకి లాక్కెళ్లి తలుపు వేసి అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు వట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**గర్భిణీలలో రక్తహీనత, తలసేమియాపై**

# అవగాహన సదస్సు

**కార్యక్రమంలో ప్రసంగించిన డాక్టర్ దివ్య నైనా..**



**చర్ల, వాస్తవం**

చర్ల మండలం సత్యనారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రిలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య నైనా మాట్లాడుతూ, గర్భిణీ సమయంలో వచ్చే రక్తహీనత, తలసేమియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు మాట్లాడుతూ, మన చుట్టూ పక్క ఏరియాలో గిరిజన మహిళలు తలసేమియా, రక్తహీనతతో బాధ పడుతున్నారని, గర్భం దాల్చిన మొదలు ప్రసవం వరకు ప్రతి వారం ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తీసుకొని తల్లీబిడ్డ క్షేమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మూడు పాడి గేదెలు మృతి

**చర్ల, వాస్తవం**



చర్ల మండల పరిధిలోని సీ కత్తిగూడెం గ్రామానికి చెందిన యంబడి హరినాథ్‌కు సంబంధించి మూడు పాడి గేదెలు శుక్రవారం మొగళ్ళపల్లి లోని పంట పొలాల్లో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన ఘట న చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని సికత్తిగూడెం గ్రామానికి చెందిన యంబడి హరినాథ్ మూడు పాడి గేదెలు శుక్రవారం ఉదయం మూడు గేదెలు మేతకోసం ఆటుగా వెళ్లి విద్యుత్ షా క్కు గురై మృతిచెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పాడి గేదెలు మృతిచెందాయని రైతు వాపోయాడు. మృతిచెందిన గేదెల విలువ రూ.3లక్షల 60 వేలు వరకు ఉంటుందని అవి హర్యానా నుంచి తెప్పించినవని బాధితుడు వివరించారు. గురువారం రాత్రి వీచిన గాలులకు చెట్లు, కరెంటు స్తంభాలు పడిపోయి ఉండగా సిబ్బంది కరెంటును నిలుపుదల చేయకుండా నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబం కన్నీరు మున్నేరుగా విలపించారు. ఈదురు గాలుల కారణం గా తెగిపడిన కరెంటు తీగలను తక్షణమే లైన్ సరిచేసి ఉంటే ఇలాంటి నష్టం జరిగేది కాదని అధికారులు పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని బాధితుడు వాపోయాడు.

**మద్దూరు ఆదర్శ పాఠశాలలో**

# సమ్మర్ క్యాంప్

**-మే11నుండి25వరకు ఉచిత శిక్షణ**

**-6నుంచి 9తరగతుల ప్రభుత్వ విద్యార్థులకు అవకాశం**

**వాస్తవం : మద్దూరు**



మండలంలోని ఆదర్శ పాఠశాలలో మే11 నుండి 25వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న అన్ని ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం ఉందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. క్యాంప్‌లో శిక్షణ హ్యాండ్ రైటింగ్ అందమైన,స్పష్టమైన రాత నైపుణ్యం. ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ సంగీత వాయిద్యాలపై ప్రాథమిక శిక్షణ. ఇండోర్ గేమ్స్,చెస్, క్యారమ్ వంటి ఆటలతో మేధో వికాసం. అబాకస్ లెక్కల్లో వేగం,ఏకాగ్రత పెంపొందించే శిక్షణ. లక్ష్యం విద్యార్థుల్లో సృజనాత్మకత, మేధస్సు,ఏకాగ్రత మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఉచిత శిక్షణ,క్యాంప్‌కు మండలంలోని అన్ని ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని విని యోగించుకోవాలనే వారు పేర్లు నమోదు కోసం మే10లోగా ఆదర్శ పాఠశాల మద్దూరులో సంప్రదించాలని కోరారు.

# రిటైర్డ్ ఐపీఎస్ భార్య దారుణ హత్య

- నేపాలీ గ్యాంగ్ ఘాతుకం..
- భారీగా నగదు, ఆభరణాలు చోరీ
- జూబ్లీహిల్స్‌లో రిటైర్డ్ ఐపీఎస్ సతీమణి హత్య
- రెండ్రోజులపాటు రెక్కీ నిర్వహించి హతమార్చిన నిందితులు

**బంజారాహిల్స్, మే 8 :** సంపన్నులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు నివాసం ఉంటున్న జూబ్లీహిల్స్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సతీమణి దారుణ హత్యకు గురయ్యారు. ఏడాది కాలంగా ఇంట్లో పనిచేస్తున్న నేపాలీ యువతి సహకారంతో ముగ్గురు నేపాలీ గ్యాంగ్ సభ్యులు గురువారం అర్ధరాత్రి రిటైర్డ్ ఐపీఎస్ ఇంట్లో ప్రవేశించి ఆయన భార్య తనూజ (60)ను హత్యచేసి, నగదు, ఆభరణాలు ఎత్తుకెళ్లారు. జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లోని ప్లాట్ నంబర్ 46 లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే గతంలో జైళ్ల శాఖ డీజీగా ఉద్యోగ విరమణ చేశారు. భార్య తనూజ, ఇద్దరు కుమార్తెలతో కలిసి మూడంతస్తుల ఇంట్లో ఉంటున్నారు. ఈ నెల 1న వైద్యం కోసం వినయ్ రంజన్ రే బెంగళూరు వెళ్లారు. వీరి ఇంట్లో ఏడాది నుంచి కల్పన (30) అనే యువతి పనిమనిషిగా ఉంటున్నది. గతంలో పనిచేసిన కల్పన తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె స్థానంలో పనికి కుదిరి అదే ఇంట్లోని సర్వెంట్ రూమ్‌లో ఉంటున్నది. వినయ్ రంజన్ రే బెంగళూరుకు వెళ్లడంతో పనిమనిషి కల్పనను తన గదిలో పడుకోవాలని తనూజ సూచించారు. పెద్ద కుమార్తె సునందతో పాటు మరో కుమార్తె మూడో అంతస్తులోని బెడ్‌రూమ్‌లో నిద్రిస్తుంటారు. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంట్లో మరమ్మతుల కోసం కార్పెంటర్ వచ్చి కుమార్తె సునందకు ఫోన్ చేశాడు. కింది అంతస్తుకు వచ్చిన సునంద.. తల్లి గదిలోకి వెళ్లి చూడగా ఆమె నోట్లో గుడ్డలు కుక్కి చేతులు, కాళ్లను తాళ్లతో కట్టేసి ఉన్నాయి. సెక్యూరిటీ గార్డు, స్థానికుల సహాయంతో జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా అప్పటికే తనూజ మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు. తనూజ హత్య విషయంపై సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలతోపాటు ఫోరెన్సిక్ విభాగం సిబ్బంది వచ్చి ఆధారాలు సేకరించారు. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్‌తోపాటు పోలీసు ఉన్నతాధికారులు మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సీసీ ఫుటేజీలను పరిశీలించగా అర్ధరాత్రి 1.40 గంటల ప్రాంతంలో కల్పన బయటకు వచ్చి ఇంటికి ఎదురుగా ఉన్న పార్కు వైపు సైగలు చేయడం.. క్షణాల్లోనే ముగ్గురు ఆగంతకులు ఇంట్లోకి ప్రవేశించిన దృశ్యాలు కనిపించాయి. గంటన్నర తర్వాత రెండు భారీ బ్యాగులతో కల్పనతోపాటు ముగ్గురు ఆగంతకులు వచ్చిన దారిలోనే పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. రెండ్రోజులుగా ఆగంతకులు వినయ్‌రంజన్ ఇంటివద్దకు వచ్చి రెక్కీ నిర్వహించినట్టు, కల్పనతో మాట్లాడి వెళ్లినట్టు తేలింది. అర్ధరాత్రి దాటిన తర్వాత కల్పనతో పాటు ఇంట్లోకి వెళ్లిన ఆగంతకులు నేరుగా తనూజ బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఆమె నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు చేతులను బంధించి ఆమె ఒంటి మీద ఆభరణాలతోపాటు అల్మారాలో ఉన్న ఆభరణాలతోపాటు నగదును సూట్‌కేసుల్లో సర్దుకొని తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఇంట్లోంచి బయటకు వచ్చి పార్కు గుండా పారిపోయినట్టు తేలింది. నోట్లో గుడ్డలు కుక్కడంతో ఊపిరి ఆడకపోవడంతో తనూజ మృతి చెందినట్టు పోలీసులు భావిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత భద్రత కలిగిన ప్రాం తమైన ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సతీమణిని దారుణంగా హత్య చేయడంతోపాటు భారీగా సొత్తును దోచుకువెళ్లిన వార్త క్షణాల్లోనే వ్యాపించడంతో డీజీపీ సీవీ ఆనంద్, నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్‌సహా పోలీసు యంత్రాంగం మొత్తం అక్కడికి చేరుకున్నది. నిందితులను పట్టుకొనేందుకు సుమారు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్ బృందాలు సమీప ప్రాంతాలను తనిఖీ చేయగా నిందితులు పారిపోయిన దారిలో కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. హత్యలో పాల్గొన్న ఓ నిందితుడు వాడిన క్యాప్, మాస్క్ సమీపంలోని పార్క్‌లో పారవేయగా వాటిని క్లూస్ టీమ్ సేకరించింది. నేపాలీ గ్యాంగ్ సభ్యులు పారిపోయిన దారిలో సీసీ ఫుటేజీని సేకరిస్తున్నారు. నిందితులకు సంబంధించిన కీలక ఆధారాలు లభ్యమయ్యాయని, త్వరలోనే వారిని పట్టుకుంటామని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రకటించారు. నాలుగు ప్రత్యేక బృందాలు నిందితుల కోసం నేపాల్ సరిహద్దులకు వెళ్లినట్టు తెలుస్తున్నది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు నెలల వ్యవధిలో నేపాలీ గ్యాంగ్‌లు మూడు దోపిడీలకు పాల్పడటం సంచలనంగా మారింది. ఫిబ్రవరి 5న రాత్రి జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 69లోని నందగిరిహిల్స్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్న రవీంద్ర కుమార్‌శర్మ అనే వ్యాపారి ఇంట్లో పనిచేస్తున్న భూపేందర్ షాహీ అనే వ్యక్తి నలుగురు నేపాలీ గ్యాంగ్ సభ్యులతో కలిసి సుమారు రూ.1.3 కోట్ల విలువైన సొత్తును చోరీ చేశాడు. ఆ ఘటనను మరువక ముందే జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 25లో నివాసం ఉంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి పింగళి అనిరుధ్‌రెడ్డి నివాసంలో పనిమనుషులా చేరిన నేపాలీ గ్యాంగ్‌కు చెందిన మహేశ్‌షాహీ, అప్పర ఏప్రిల్ 13న అర్ధరాత్రి దాటిన తర్వాత మరో ముగ్గురి సహకారంతో ఇంట్లోకి ప్రవేశించి సుమారు రూ.2 కోట్ల విలువైన వజ్రాభరణాలు, ఖరీదైన వాచీలు ఎత్తుకెళ్లారు. ఈ రెండు ఘటనల తరువాత సంపన్నుల ఇండ్లలో నేపాలీ పనిమనుషుల వివరాలు సేకరించేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.



### నేపాలీ పనిమనుషులతో జాగ్రత్త



తనూజ హత్య నేపాలీ గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా ఆధారాలు లభ్యమయ్యాయి. కొంతకాలంగా దేశవ్యాప్తంగా నేపాలీ గ్యాంగ్‌లు పలు నేరాలకు పాల్పడుతున్నాయి. జూబ్లీహిల్స్‌లో రెండునెలల క్రితం నేపాలీ గ్యాంగ్‌లు చోరీ చేయడంతో నిందితులను పట్టుకున్నాం. నేపాలీలను పనిమనుషులుగా పెట్టుకుంటే వారి బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేసుకోవాలని గతంలో సైతం చెప్పాం. ప్రజలు భయభ్రాంతులకు గురికావొద్దు. అతి త్వరలోనే నిందితులను పట్టుకుంటాం.

–సీపీ సజ్జనార్

# టిడిపి కార్యకర్త మృతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు**

**వాస్తవం : డి. హీరేహాళ్ మే 08**

డి. హీరేహాళ్ మండలంలోని హిర్దెహాల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వడ్డే ఎర్రిస్వామి గత 30 సంవత్సరాలకు పైబడి తెలుగుదేశం పార్టీలో పనిచేశారు.గత కొన్ని రోజులు గా వడ్డే ఎర్రిస్వామి అనారోగ్య పారిన పడటంతో ఆరోగ్యం క్షీణించినది. ఈ సందర్భంలో శుక్రవారం నాడు మృతి చెందారు. వడ్డే ఎర్రిస్వామి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, మండల పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డితో కలిసి శుక్రవారం నాడు హిర్దెహాల్ గ్రామానికి రావడం జరిగింది. ఈ సందర్భంలో ఎర్రిస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రా మంలో పార్టీ కార్యక్రమాలలో ఎంతో నిబ ద్ధతతో పనిచేసేవాడని అలాగే



గత 30 సంవత్సరాలుగా ఎన్నికలలో స్వయంగా తానే భూత్ ఏజెంట్‌గా కూడా పాల్గొంటూ పార్టీకి ఎనలేని కృషి చేశాడని అన్నారు. ఇలాంటి కార్యకర్తను కోల్పోవడం ఎంతో దురదృష్టకర మని అన్నారు. అలాగే ఎర్రిస్వామి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటుం దని ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# ఇద్దరు చైన్ స్నాచర్స్ అరెస్ట్

**రెండు తులాల పుస్తెలతాడు రికవరీ**

**వివరాలు వెల్లడించిన సిఐ మచ్చ శివకుమార్**

**వాస్తవం, వరంగల్ క్రైమ్, మే 8:**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన చీకటి రాహుల్, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన ఉట్నూరు సాయికిరణ్ అనే ఇద్దరు చైన్ స్నాచర్లను హనుమకొండ, సిసిఎస్ పోలీసులు కలిసి అరెస్టు చేసినట్లుగా హనుమకొండ సిఐ శివ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..నిందితులు ఇద్దరు గత కొద్ది రోజులుగా హన్మకొండలోని ఒక ప్రయివేట్ హాస్టల్లో ఉంటూ జల్సాలకు అలవాటు పడి, ఖర్చుల కోసం రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్లే ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని ఈనెల 4వ తేదీన మధ్యాహ్నం సమయంలో పెద్దమ్మ గడ్డ ఏరియాలో ఇద్దరు కలిసి బైక్ పై తిరుగుతూ ఎవరైనా ఒంటరి మహిళ కనబడితే చైన్ స్నాచింగ్ చేద్దామని ప్రయత్నించినారు. కానీ ఆ రోజు కుదరక మళ్లీ తర్వాత రోజు ఉదయం బొక్కలగడ్డ ఏరి




యాలో ఒక మహిళ ఒంటరిగా వెళుతుండడం చూసి ఆమె మెడలోని రెండు తులాల పుస్తెల తాడును తెంపుకొని పారిపోయినారు. శుక్రవారం వారు దొంగిలించిన బంగారాన్ని అమ్మడానికి వెళుతుండగా వారిని చాకచక్యంగా హనుమకొండ, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి పట్టుకున్నారు. వారివద్ద నుండి దొంగిలించిన రెండు తులాల బంగారు పుస్తెల తాడు, మోటార్ సైకిల్, సెల్ ఫోన్‌లను రికవరీ చేసి వారిని రిమాండ్ పై కోర్టులో హాజరు పరుచనున్నట్లుగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్, సిసిఎస్ కు చెందిన సీఐ రాఘవేంద్ర, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌లను ఏసిపి హన్మకొండ అభినందించినారు.

# తమిళనాట అదే అనిశ్చితి

తమిళనాడు రాజకీయం గంటకో మలుపు తిరుగుతున్నది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై హైడ్రామా కొనసాగుతున్నది. శనివారం ఉదయం ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడానికి టీవీకే అధినేత విజయ్ ఏర్పాట్లు చేసుకుంటున్న క్రమంలో శుక్రవారం రాత్రి ఊహించని ట్విస్ట్ ఎదురైంది. విడుతలై చిరుతైగళ్ కట్చి(వీసీకే) నుంచి మద్దతు లేఖ అందకపోవడంతో ప్రమాణ స్వీకారంపై గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. వీసీకే లేఖ కోసం గవర్నర్ ఎదురుచూస్తున్నారని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి.



**తమిళనాడు రాజకీయం గంటకో మలుపు**

**కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ**

**నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడానికి టీవీకే అధినేత విజయ్ ఏర్పాట్లు**

**శుక్రవారం రాత్రి ఊహించని ట్విస్ట్**

**116 మంది సంతకాలతో గవర్నర్‌కు విజయ్ లేఖ!**

**మరో నలుగురి ఎమ్మెల్యేల మద్దతున్నట్లు మౌఖికంగా వెల్లడి**

**మెజారిటీ చూపితేనే ప్రమాణంపై గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ప్రకటన**

**టీవీకేకు కాంగ్రెస్, లెఫ్ట్ మద్దతు..**

**వీసీకే మద్దతుపై అస్పష్టత.. ఐయూఎంఎల్ యూటర్న్**

గవర్నర్‌ను మూడోసారి కలిసిన విజయ్.. 116 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖను అందజేశారు. 234 స్థానాలున్న శాసనసభలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు అవసరం. వీసీకే, ఐయూఎంఎల్ టీవీకేకు మద్దతు తెలిపాయని, దీంతో టీవీకే బలం 120కు చేరుకుందని, శనివారం ఉదయం 11 గంటలకు విజయ్ సీఎంగా ప్రమాణం చేస్తారని అంతకుముందు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

**చెన్నై, మే 8:** తమిళనాడు రాజకీయం గంటకో మలుపు తిరుగుతున్నది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై హైడ్రామా కొనసాగుతున్నది. శనివారం ఉదయం ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడానికి టీవీకే అధినేత విజయ్ ఏర్పాట్లు చేసుకుంటున్న క్రమంలో శుక్రవారం రాత్రి ఊహించని ట్విస్ట్ ఎదురైంది. విడుతలై చిరుతైగళ్ కట్చి(వీసీకే) నుంచి మద్దతు లేఖ అందకపోవడంతో ప్రమాణ స్వీకారంపై గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. వీసీకే లేఖ కోసం గవర్నర్ ఎదురుచూస్తున్నారని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి. అంతకుముందు గవర్నర్‌ను మూడోసారి కలిసిన విజయ్.. 116 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖను అందజేశారు. 234 స్థానాలున్న శాసనసభలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు అవసరం. వీసీకే, ఐయూఎంఎల్ టీవీకేకు మద్దతు తెలిపాయని, దీంతో టీవీకే బలం 120కు చేరుకుందని, శనివారం ఉదయం 11 గంటలకు విజయ్ సీఎంగా ప్రమాణం చేస్తారని అంతకుముందు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. టీవీకేకు మద్దతుపై శనివారం తమ నిర్ణయం ప్రకటిస్తామని వీసీకే శుక్రవారం రాత్రి ప్రకటించింది. లోక్‌భవన్ వర్గాల కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం గవర్నర్‌ను కలసిన విజయ్ 116 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన మద్దతు సంతకాలను సమర్పించారు. అయితే వీసీకే, ఐయూఎంఎల్‌కు చెందిన అధికారిక లేఖలను సమర్పించలేదు. ఆ లేఖలను కొద్ది సేపట్లో సమర్పిస్తానని విజయ్ చెప్పినట్లు సమాచారం. మిగిలిన మద్దతు లేఖలు అందిన వెంటనే ప్రమాణ స్వీకారం గురించి గవర్నర్ కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేస్తుందని ఆ వర్గాలు చెప్పాయి. అయితే టీవీకేకు తాము మద్దతు ఇవ్వడం లేదంటూ ఐయూఎంఎల్ రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. డీఎంకే సారథ్యంలోని కూటమితోనే కొనసాగుతామని ఐయూఎంఎల్ ప్రకటించింది. వీసీకే తన మద్దతు లేఖను మెయిల్ ద్వారా టీవీకేకు పంపినట్లు వార్తలు వచ్చినప్పటికీ అది నిజం కాదని ఆ పార్టీ స్పష్టం చేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి విజయ్‌కు గవర్నర్ ఈ నెల 10వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. ఇదిలా ఉంటే, ఏఎంఎంకేకు చెందిన టీటీవీ దినకరన్ శుక్రవారం రాత్రి గవర్నర్‌ను కలుసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏఐఏడీఎంకేను ఆహ్వానించాలని అర్థించారు. కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే ఉన్న తన పార్టీ తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు ఏఐఏడీఎంకే నాయకుడు ఎడప్పాడి కే పళనిస్వామిని బలపరుస్తున్నట్లు దినకరన్ గవర్నర్‌కు తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం దొడ్డిదారి ద్వారా గవర్నర్ పాలనను తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నదని విపక్ష పార్టీలు ఆరోపించాయి. శుక్రవారం తెరవెనుక టీవీకే నేతృత్వంలోని కూటమికి మద్దతు కూడగట్టేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా వీసీకే అధినేత తోల్ తిరుమావళవన్‌తో మాట్లాడటంతో చెన్నై వ్యాప్తంగా తీవ్రమైన చర్చలు జరిగాయి. ఆ వెంటనే, సీపీఐ వర్కింగ్ కమిటీ, సీపీఎం రాష్ట్ర నాయకత్వం కూడా విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీలో సమీకరణాలు నాటకీయంగా మారిపోయాయి. తదుపరి ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారనే అనిశ్చితికి తెరపడే అవకాశం ఏర్పడింది.

**విజయ్ తీరుపై అసహనం**

తమిళనాడు రాజకీయాలను అస్థిరపరిచేందుకు గవర్నర్ కార్యాలయాన్ని ఉపయోగించుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని వీసీకే నాయకుడు సింథనై సెల్వన్ ఆరోపించారు. ప్రజాస్వామ్య నియమాలు ప్రమాదంలో ఉన్నాయని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో ఎన్నికల అనంతర పరిస్థితిని విజయ్ నిర్వహించిన తీరును ఆయన బహిరంగంగా విమర్శిస్తూ ఫలితాలు వెలువడిన వెంటనే టీవీకే అధినేత కూటమి భాగస్వాములను వ్యక్తిగతంగా ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. మద్దతు కోరుతూ వాట్సాప్ సందేశం పంపి ఆ తర్వాత స్పందించండి అని చెప్పడాన్ని మనం ఎలా అర్థం చేసుకోవాలి? అని సెల్వన్ ప్రశ్నించారు.

# దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తా

## : సీఎం రేవంత్‌రెడ్డి

**వికారాబాద్, మే 8 :** దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందర వరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 220 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన



పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.